ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.

aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419


# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




TUESDAY 7TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 187 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 7 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 187 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పరిశ్రమలు పెట్టే వారికి
# అన్నిరకాల మద్దతు

హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం

సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్,అక్టోబర్ 6:**

తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷–లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా



## సుప్రీంకోర్టులో తెలంగాణ
# ప్రభుత్వానికి ఊరట

బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,అక్టోబర్6 :**

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా?

## జస్టిస్ గవాయ్‌పై దాడి
# యత్నం

దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు

ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి



## నవంబర్ 11న జూబ్లీహిల్స్
# ఉప ఎన్నిక

14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన



## మీరు పనులు వదిలి వెళితే
# మేం చేస్తున్నాం

మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం

శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి





**హైదరాబాద్,అక్టోబర్ 6:**

మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు.

## రాయదుర్గంలో ఎకరా
# 177 కోట్లు

వేలంలో అత్యధిక ధరకు అమ్మకం




# వైద్యశాస్త్రంలో విశేష కృషి

## ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:**

వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు



# పరిశ్రమలు పెట్టే వారికి అన్నిరకాల మద్దతు

ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.

ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

### అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

### జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 6: కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్



ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

### రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

### మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

### సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్ 6: రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని,

మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవెశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్,




బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పించన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మీ పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# నటుడు విజయ్ కారుకు ప్రమాదం

### జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన

జోగులాంబ గద్వాల,అక్టోబర్ 6: హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు



### జస్టిస్ గవాయ్‌పై దాడి

# యత్నం

హైదరాబాద్,అక్టోబర్ 6: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

### నవంబర్ 11న జూబ్లీహిల్స్

# ఉప ఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24

పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

### మీరు పనులు వదిలి వెళితే

# మేం చేస్తున్నాం

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

### రాయదుర్గంలో ఎకరా

# 177 కోట్లు

హైదరాబాద్,అక్టోబర్ 6: టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

### ఎంఐఎం

# మాకు ఫ్రెండ్లీ పార్టీ

హైదరాబాద్,అక్టోబర్ 6: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ యాప్‌పై ఎం.ఎల్.హెచ్.పీ.లకు శిక్షణ

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష
## డీ.ఎం.హెచ్.ఓ. డా. వాణిశ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 6 అక్షరం న్యూస్**

జిల్లా సమగ్ర అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం రోజు ఎన్‌సీడీ (అసంక్రామిక వ్యాధులు) న్యూ యాప్ నిర్వహణపై ఎం.ఎల్.హెచ్.పీ.లకు శిక్షణా కార్యక్రమం మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ తెలిపారు.డా. వాణిశ్రీ మాట్లాడుతూ, "ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించినప్పుడు కేసుల వివరాలు, పరీక్షలు, చికిత్స, రెఫరల్, ఫాలో అప్ వివరాలు న్యూ యాప్‌లో నమోదు చేయడం ద్వారా సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుంది" అని వివరించారు.జాతీయ అసంక్రామిక వ్యాధుల నివారణ కార్యక్రమం కింద 12 రకాల ప్రోగ్రాములు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. అందులో ఎన్‌సీడీ, పాలియాటివ్ కేర్, ఎల్డర్లీ కేర్, టొబాకో నియంత్రణ, అయోడిన్ అవగాహన, వాతావరణ మార్పులు, మానసిక ఆరోగ్య ప్రోగ్రామ్‌లు వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవం అయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. అలాగే క్షయవ్యాధి బాధితులు మందులను సక్రమంగా వాడుతున్నారా అన్నది పర్యవేక్షించాలని సూచించారు. ఇంటింటికి జ్వరాల సర్వే చేసి, తక్షణం చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్లు ఎ. మధుసూదన్, టి. రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహీందర్, ఎం.ఎల్.హెచ్.పీలు పాల్గొన్నారు.

# న్యూఇండియా పార్టీకి షోకాజ్ నోటీస్ జారీ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -06 అక్షరం న్యూస్**

న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు లిజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 6 /అక్షరం న్యూస్ :**

కేసముద్రం మండల కేంద్రంలో జ్యోతి రావు పూలే సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ ఎంపిటిసి బాలు నాయక్,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండ సురేష్,నేరేటి కొమరయ్య,శంకర్,రాము,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రషీద్ ఖాన్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,గుల్లేపెల్లి రాజేష్, రామచంద్రు,చెడుపెల్లి ఎలందేర్, బోడ విక్కిఆగే చిన్న వెంకన్న, నలగుర్తి ఉప్పలయ్య, కోమాకుల రమేష్, జలంపల్లి శ్రీనివాస్, బానోత్ నరేష్,ఆంగోత్ బాల,హనుమ, బానోత్ బాలు, తరాల సుధాకర్,మాజీ సర్పంచ్ దాసు,ఎండీ నవాజ్ అహ్మద్,సామల నరసయ్య,శ్రీను,అరుణ్,మహేష్,అజిత్ రెడ్డి,సురేష్,ఎండీ సమీర్,హరి కృష్ణ,అభి, పాల ముకేష్,ఎండీ రఫీ, యుగేందర్,కనుకుల రాంబాబు,భాష,బాధ్య, రామ్ రెడ్డి,కొల్లూరు శ్రీనివాస్, జాటోత్ నవీన్, కోతి కొమరయ్య,కలిపాక వెంకన్న, కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


# మోగిన బీహార్ ఎన్నికల నగారా

**రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ**
**నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు**
**నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు**
**90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు**
**ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు**
**ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు**
**అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు**
**షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎఓలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.



# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 06 అక్షరం న్యూస్**

హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీయ్ అధ్యక్షతన జరిగిన పెద్దపెల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ మరియు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది

# గంగారం జడ్పీటిసి టికెట్ మా సామాజిక వర్గానికి ఇవ్వాలని వినతి

## నేతకాని సామాజిక వర్గానికి జెడ్పీటిసి టికెట్ ఇవ్వాలి మంత్రి సీతక్కకి వినతి పత్రం అందించిన నేతకాని. రాష్ట్ర.అధ్యక్షులు జాడి నరసన్న



**మహబూబాబాద్ జిల్లా /గంగారం/ అక్టోబర్ 6(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం గంగారం మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ ను నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని మంత్రి సీతక్క గారిని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న గారు వారి ప్రతినిధులు అందరూ కోరారు. గంగారం మండలంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం అక్కడ జనరల్ రావడంతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని వారు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జనగం లక్ష్మణ్, రాజం నర్సయ్య గోగు సునీల్, గాంధెర్ల కృష్ణ . రత్నం గోనే రామచంద్రరావు.తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -06 అక్షరం న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరెటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

## చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం

న్యూఢిల్లీ,అక్టోబర్6: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీంకోర్టు లో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !





ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

### హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు
### ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ



**హైదరాబాద్,అక్టోబర్6 :**
దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.
దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కీలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

### 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
### ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం



న్యూఢిల్లీ,అక్టోబర్6 : సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు.
రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషిన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణకు రాగా పిటిషన్‌ను ధర్మాసనం విచారించేందుకు తిరస్కరించింది. దీంతో మంత్రులు సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు.

**42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు -పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్‌ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్‌ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్6 :**
అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

### నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ



**హైదరాబాద్,అక్టోబర్6 :**
భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

## మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు

### ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

వికారాబాద్,అక్టోబర్6 : మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షల్లో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

### 42శాతం రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు
### జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి

జనగామ,అక్టోబర్6: బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అయిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. 42శాతం బిసి కోటాపై ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చి జీవో కూడా ఇచ్చిందని అన్నారు. బీసీ కోటాపై అన్ని ఆలోచించే ప్రభుత్వం సజావుగా నిర్ణయం తీసుకుందని అన్నారు. అయితే కొందరు కావాలనే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల భాగస్వామ్యంతోనే బీసీ కోటా సాధ్యమని సిఎం రేవంత్ ఎప్పుడో అన్నారని గుర్తు చేశారు. కోటాపై వ్యతిరేక పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామని.. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని..బిసిలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అతిపెద్ద విజయం సాధించబోతోందని అన్నారు. బిఆర్‌ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

## పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

హైదరాబాద్,అక్టోబర్6 : హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

# కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి




**లిఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులులి జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర పిలుపులో భాగంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను,కార్మికులను పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లను కార్మికులుగా, ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మనెంట్ చేయాలని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ, సాంఘిక భద్రతను గ్యారెంటీ చేయాలని డిమాండ్ చేస్తూ లేబర్ డిపార్ట్మెంట్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ పిలుపులో భాగంగా సోమవారం రామగుండం ఎన్టిపిసి అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్ టియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి. కమిషనర్కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ.లి మాట్లాడుతూ ఉత్పాదక సర్వీస్ రంగాల్లో దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో శ్రమిస్తూ ఉత్పత్తిలోనూ సేవలు అందించడంలోనూ కీలకపాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు మరియు స్కీం వర్కర్లు (అంగన్వాడీ, ఆశా, మెడ్డే మిల్స్, కస్తూరిబా) సుదీర్ఘకాలంగా అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఉద్యోగ సాంఘిక భద్రత, కనీస వేతనాలు, పని స్థలాల్లో రక్షణ తదితర సమస్యల పరిష్కారం లో సంవత్సరాల తరబడి ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు స్పందించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ఉన్న 33/34 రకాల విభాగాలలో కేంద్ర సర్వీస్ లోను సుమారు 6 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల పనిచేస్తున్నారని వీరిలో సింగరేణిలో 30 వేల మంది, ఎన్టిపిసి లో 6000 మంది, ఎఫ్సీఐలో 2000 మంది, ఈసీఐ ఎల్, బిహెచ్ఇఎల్, బిడిఎల్ తదితర సంస్థల్లో సుమారు 20,000 మంది పనిచేస్తున్నారని మన రాష్ట్రంలోనే కేంద్ర ప్రభుత్వ సర్వేసులలో కేబుల్, నెట్వర్క్ హిందుస్థాన్ పెట్రోల్ కార్పొరేషన్, ఇండియన్ పెట్రోల్ కార్పొరేషన్, గ్యాస్ హెచ్పి గ్యాస్, భారత్ గ్యాస్ సుమారు ఐదు లక్షల మంది వరకు పనిచేస్తున్నారని స్థూలంగా చెప్పాలంటే స్టేట్ అండ్ సెంట్రల్ సర్వీస్ లు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 20 నుండి 25 లక్షల మంది పనిచేస్తున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని 36.వివిధ శాఖలలో 40 వేల మంది కాంటాక్ట్ కార్మికులు 90.000 మంది అవుట్సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరి సర్వీసు ఉత్తర్వులను సంవత్సరానికి ఒకసారి బ్రేక్ చేసి మరల కొనసాగించేవాళ్లు సర్వీస్ కొనసాగింపులను బ్రేక్ చేయరాదని జీవో నంబర్ 60/61 అమలు చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సి వెంటనే ప్రకటించి కనీస వేతనాలను సవరించి అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి తో సహా అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని వారికి కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లను (అంగన్వాడి మిడ్ డే మీల్ ఆశ కేజీబీవీ) వర్కర్లను ఉద్యోగులుగా గుర్తిస్తూ వారికి పెర్మనెంట్ చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలన్నారు.




8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని పని స్థలాల్లో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారాని కై కార్మికుల పక్షాన ఐ ఎఫ్ టి యు నిరంతరం పోరాడుతుందని కార్మిక వర్గం ఐక్యంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, నాయకులు ఐ రాజేశం, ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, పుట్టపాక స్వామి,ఆర్ రాయ మల్లు, గుండు రాజయ్య, దుర్గం రవీందర్, ఎస్ రవి, జీ కుమార్,డి నర్సయ్య . తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్నారకం ధాన్యానికి బోనస్ బోగసేనా..



**జఫర్ గడ్,అక్టోబర్ 06, అక్షరం న్యూస్ :**

జనగామ జిల్లాలో రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం మండల నాయకుల సమావేశం నల్ల తీగల శ్రీను అధ్యక్షతన జరిగింది. సోమయ్య మాట్లాడుతూరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండించే దొడ్డు,సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిందని,కానీ వాస్తవానికి కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ ప్రకటించి, దానిని కూడా ఇప్పటి వరకు పూర్తిగా విడుదల చేయలేదని విమర్శించారు.జనగాం జిల్లాలో 5715 మంది రైతుల వద్ద నుండి సుమారు 2,54,716 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడిందని, దానికి సంబంధించిన రూ.12 కోట్ల బోనస్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతులకు "బోగస్"గా మారుతు న్నాయని అన్నారు.ప్రభుత్వం రైతులను నమ్మకద్రోహం చేయడం ఆపి,వెంటనే బోనస్ నిధులను జమ చేయాలని, అలాగే అన్ని రకాల పంటలకు బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు సముద్రాల దుర్గయ్య,ఎం డి ఖాదర్ బాబు,నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుడునీ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 06 /అక్షరం న్యూస్‌బీ**

సోమవారం సాయంత్రం బోడగుట్టకు చెందిన ఖలీల్ పాషా బస్టాండ్ ప్రాంతంలోని ఆర్టీసీ బంక్ వద్ద జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ తక్షణమే స్పందించి ఖలీల్ పాషాను తన వాహనంలో ఆస్పత్రికి తీసుకుని వెళ్లి అక్కడ ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. మానవత్వంతో స్పందించి దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన తక్షణం వైద్య సహాయం అందించిన ఎస్సై ప్రవీణ్ కుమార్ కు క్షతగాత్రుడు ఖలీల్ కుటుంబ సభ్యులతో పాటుగా ఘటన స్థలంలో ఉన్న ప్రజలు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ సెంటర్ అభివృద్ధి పనులు ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్టీపీసీలోని ఎఫ్‌సిఐ సెంటర్ అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.ఎఫ్‌సిఐ సెంటర్ రహదారి వెడల్పు పనులను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి ఎన్టీపీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. ఆసిఫ్ పాషా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రారంభించారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పట్ల శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నిరంతరం కృషి చేస్తూ ప్రజల సౌకర్యార్థం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఆ దిశగా ఈ రహదారి వెడల్పు పనులు మరో ముందడుగుగా నిలిచాయి.రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు కోరడమేగాక ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడు మడిపల్లి మల్లేష్, బొడిగె భరత్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించండి

## – మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 6(అక్షరంన్యూస్)**

గంగారం మండలం జంగాలపల్లి మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ యువ సీనియర్ నాయకులు ఇస్లావత్ బాలకృష్ణ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని నిలబడి బి ఆర్ ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి సర్పంచిగా జంగాలపల్లి గ్రామపంచాయతీ ప్రజల ఆదరణ అభిమానాలు పొంది తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకొని గంగారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల (పధాన కార్యదర్శి గా (ప్రజలకు యువ నాయకుడిగా సేవలందిస్తూ. ములుగు నియోజకవర్గం ఇన్ చార్జీ బడే నాగ జ్యోతి కి. విధేయుడిగా ఉ ంటూ ఏ ఎన్నిక వచ్చిన పార్టీ కోసం కష్టపడి గెలుపు కోసం ముందుండే ఇస్లావత్ బాలకృష్ణ కు గంగారం బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత. మాజీ మంత్రి సత్యవతి రాతోడు రాష్ట్ర జిల్లా. గంగారం సీనియర్ నాయకులు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# దమ్ము ధైర్యం, ఉంటే కడియం వెంటనే రాజీనామా చేయాలి

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి –మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 06:**

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, త్వరలోనే ఆయనను రాజకీయ సమాధి చేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఊరూరికి బీఆర్ఎస్ అభివృద్ధి-ఇంటింటికి కేసీఆర్ సంక్షేమ పథకాలు' కార్యక్రమంలో భాగంగా సోమవారం పడమటిగూడెం. నిడిగొండ, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారయణపురం, కోమల్ల బాంజీపేట, కన్నాయిపల్లి, కోడూరు, రామన్నగూడెం, గబ్బెట, తదితర గ్రామాల్లో పర్యటించారు. గబ్బెటలో కాంగ్రెస్ బాకీ పోస్టర్లను విడుదల చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ హామీల అమలులో సర్కారు పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ పథకాలు ఆటకెక్కయని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శించే నైతికత కడియం శ్రీహరికి లేదని, కడియంకు ఏ మాత్రం సిగ్గు.. శరం.. దమ్ము.. ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేశారు. శివాజీనగర్ మాజీ సర్పంచ్ శివరాత్రి కొమురయ్య కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, నాయకులు ముసిపట్ల విజయ్, కావటి రాజయ్య, గూడ కిరణ్ కుమార్, ఎండి.రంజాన్, మ డ్లపల్లి సునీత, రాజు, మల్లయ్య, యాదగిరి, మేకల మురళి, దేవర యాకయ్య, దుబ్బాక హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే రమణ రావును కలిసిన కార్మిక నేత రామనారాయణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళంపల్లి రామనారాయణ సోమవారంపెద్ద పల్లి శాసన సభ్యులు విజయ రమణారావు గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేస్తూ శాలువతో సన్మానించారు.,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ అమర్నాథ్ , మంగళంపల్లి రామ్ నారాయణ (ఎన్టీపీసీ) మరియు అక్కపాక నరేష్ పాల్గొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి లో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన బాగుందని అభినందించారు. ముఖ్యంగా నిరుద్యోగులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు.

## అమెరికాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల.. దాదాపు సగానికి పడిపోయిన వైనం



ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 50 శాతం మేర తగ్గిపోయింది. ఉన్నత చదువుల కోసం అమెరికా యూనివర్సిటీలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఈ ఏడాది జులై, ఆగస్టుల్లో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య అంతకుముందు ఇదే కాలంతో పోలిస్తే దాదాపు సగం మేర తగ్గింది. అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్ లెక్కల ప్రకారం, ఈ ఆగస్టులో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థుల సంఖ్య 41,450. గతేడాది ఆగస్టులో మాత్రం ఏకంగా 74,825 మంది భారతీయ విద్యార్థులు అమెరికా వెళ్లారు. గత ఏడాది జులైలో 24,298 మంది వెళ్లగా ఈ ఏడాది వారి సంఖ్య 13,027కు తగ్గిపోయింది. అంతేకాకుండా, ఓపీటీ ప్రోగ్రామ్ లేని పక్షంలో 54 శాతం మంది విద్యార్థులు అమెరికా యూనివర్సిటీలకు వెళ్లరని కూడా సంస్థ అంచనా వేసింది. అమెరికాలోని విదేశీ విద్యార్థుల్లో సంఖ్యాపరంగా భారతీయులు టాప్‌లో ఉన్న విషయం తెలిసిందే (ఇక ఈ ఏడాది మార్చ్ నుంచి మే మధ్య కాలంలో భారతీయులకు జారీ చేసిన వీసాల సంఖ్య కూడా భారీగా తగ్గింది. కోవిడ్ తరువాత ఇంత తక్కువ సంఖ్యలో వీసాలు జారీ కావడం ఇదే తొలిసారి. ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే అమెరికాకు భారతీయుల రాక తగ్గిపోయింది. వీసా ఇంటర్వ్యూల వాయిదా, సోషల్ మీడియా ప్రొఫైల్స్‌పై నిఘా వంటివన్నీ ప్రతికూల ప్రభావం చూపించాయి. అమెరికా యూనిర్సిటీల్లో అడ్మిషన్లు పొందేవారికి మార్చ్–మే నెల మధ్య కాలం అత్యంత కీలకమైనది. ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో అడ్మిషన్లు పొందే విదేశీ విద్యార్థులు మార్చి–మే నెలల్లోనే వీసాలకు సిద్ధమవుతారు. అయితే, ఈ కాలంలో వీసాల జారీ ఏకంగా 27 శాతం మేర తగ్గింది. అమెరికా వలసల శాఖ లెక్కల ప్రకారం, 2024లో అమెరికాకు వెళ్లిన విదేశీ విద్యార్థుల్లో భారతీయుల వాటా 27 శాతం.

## చైనా పర్యటన.. బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తరకొరియా అధ్యక్షుడు



చైనా పర్యటన కోసం ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ సోమవారం సాయంత్రం ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరారు. నేటి సాయంత్రం ఆయన చైనాకు చేరుకోనున్నారు. అక్కడి మిలిటరీ పరేడ్‌ను పుతిన్, జిన్‌పింగ్‌తో కలిసి వీక్షించనున్నారు. సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ రైల్లో చైనా పర్యటనకు వెళ్లారు. తన ప్రత్యేకమైన ప్రేవేటు రైల్లో ఆయన సోమవారం సాయంత్రం చైనాకు బయలుదేరారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 80 సంవత్సరాలు అయిన నేపథ్యంలో చైనాలో జరుగుతున్న మిలిటరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నేటి సాయంత్రం అక్కడకు చేరుకుంటారు. గతేడాది రష్యాలో పర్యటించిన కిమ్ తాజాగా చైనా పర్యటన చేపట్టారు. కిమ్ వెంట ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇక 2019లో చివరిసారిగా కిమ్, జీ సమావేశమయ్యారు. తాజా పర్యటనలో ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించనున్నారు. శక్తిమంతమైన ఇద్దరు దేశాధినేతలతో కిమ్ వేదిక పంచుకోవడం ఉత్తర కొరియా ప్రాధాన్యత పెరగడానికి సంకేతమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కిమ్ కుటుంబం కూడా ఇదే రైలును వినియోగించింది. ఉత్తర కొరియాను ఏలిన కిమ్ తండ్రి కూడా ఇదే రైల్లో ప్రయాణించేవారు. భద్రతతో పాటు జర్నీని ఎంజాయ్ చేసేందుకు ఈ రైలును కిమ్ ఇష్టపడతారని సమాచారం. గతంలో రష్యా పర్యటనకు కూడా ఇదే రైల్లో కిమ్ వెళ్లారు. ఉత్తరకొరియాకు చైనా ఎప్పటి నుంచో అండగా ఉంటున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల ఆంక్షలతో ఇక్కట్ల పాలైన ఉత్తరకొరియాకు ఒకే ఒక దిక్కుగా చైనా నిలుస్తోంది. ఇటీవల కాలంలో కిమ్ రష్యాకు కూడా దగ్గరయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను ఉత్తర కొరియా సమకూరుస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా మధ్య బంధం మరింతగా బలోపేతం అవుతోందనేందుకు కిమ్ చైనా పర్యటన ప్రధాన సంకేతమని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. దౌత్య సంబంధాల్లో కిమ్ ప్రాముఖ్యత తాజా పర్యటనతో మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు.




బీజింగ్, సెప్టెంబర్ 03: చైనాలోని తియాన్‌జిన్ నగరం వేదికగా షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీఓ) జరిగింది. ఈ సదస్సుకు తొమ్మిది దేశాలకు చెందిన నేతలు హాజరయ్యారు. అయితే ఈ సదస్సు కోసం హాజరైన నేతలు..

వివిధ దేశాల నేతలతో సమావేశం కావడం పరిపాటి అన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. రష్యా దేశాధ్యక్షుడు పుతిన్‌తో పాక్ ప్రధాని షహబాష్ షరీఫ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు పాక్ ప్రధాని షరీఫ్ చెవికి ఉన్నహెడ్ ఫోన్స్ ఊడిపోయి .. కింద పడ్డాయి. దీనిని సరిగా పెట్టుకునే క్రమంలో ప్రధాని షరీఫ్ కాస్తా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ గమనించారు. దాంతో ఈ హెడ్ ఫోన్స్ ఎలా పెట్టుకోవాలో పాక్ ప్రధానికి ఆయన చెవిలోని హెడ్ ఫోన్స్ తీసి చూపించారు. ఆ సమయంలో పాక్ ప్రధాని చర్యలకు గాను పుతిన్ కొద్దిగా నవ్వుతూ కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అయితే గతంలో సైతం ఈ ఇద్దరి నేతల మధ్య ఇదే తరహా ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. 2020లో ఉజ్బెకిస్థాన్ వేదికగా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ ఇదే విధంగా ఇబ్బంది పడ్డారు. అంతలో అక్కడే ఉన్న ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యరు. ఆ వెంటనే ఇయర్ ఫోన్స్‌ను పాక్ ప్రధాని షరీఫ్ చెవిలో వారు సరి చేసి పెట్టారు.




మొన్నటి వరకూ జెన్ జెడ్ ఆందోళనతో అట్టుడికిన దాయాది దేశం నేపాల్.. ఇప్పుడు భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమౌతోంది. 12 మంది ప్రాణాలు కోల్పోయారు. వర్షాకాలం సెప్టెంబర్ చివరి వారంతో ముగిసినప్పటికీ.. మొన్నటి వరకూ జెన్ జెడ్ ఆందోళనతో అట్టుడికిన దాయాది దేశం నేపాల్.. ఇప్పుడు భారీ వర్షాలు, వరదలతో అతలాకు తలమౌతోంది. కుండపోత వర్షాలు, పెల్లుబికుతున్న వరదలతో ఇప్పటి వరకూ ఆదేశంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. నేపాల్‌లోని ఇలమ్ జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. గత 24 గంటల్లో మృతుల సంఖ్య ఈ స్థాయికి చేరడం పరిస్థితికి అద్దం పడుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని కోషి ప్రావిన్స్ పోలీస్ ప్రతినిధి ఎస్ఎస్‌పి దీపక్ పోఖ్రేల్ పేర్కొన్నారు. 'వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నామని, ప్రస్తుతం ప్రాథమిక వివరాలు మాత్రమే తమ వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. ఇలమ్ జిల్లాలోని సూర్యోదయ మున్సిపాలిటీలో 5 మంది, మాంగ్సెబుంగ్ మున్సిపాలిటీలో ముగ్గురు, ఇలమ్ మున్సిపాలిటీలో ఆరు మంది, డెయుమై మున్సిపాలిటీలో ముగ్గురు, ఫాక్‌ఫోక్‌థుమ్ విలేజ్ కౌన్సిల్‌లో ఒక్కరు మరణించారని సదరు అధికారి తెలిపారు. నేపాల్లో వర్షాకాలం సెప్టెంబర్ చివరి వారంతో ముగిసినప్పటికీ, మళ్లీ వర్షాలు ముంచెత్తడంతో వరదలు, కొండచెరియలు విరిగిపడ్డం తదితర ఉపద్రవాలు సంభవించాయి. ఈ ఏడాది వర్షాలు గట్టిగా పడతాయనే అంచనా ఉన్నప్పటికీ, ఈనెల (అక్టోబర్) లో కురిసిన అకాల వర్షాల కారణంగా ఇంతటి నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. కాఠ్మాండూ వ్యాలీలో నదులు (బాగ్మతి, హనుమంతే, మనోహరా మొదలైనవి) నీటి స్థాయిలు పెరిగి, వరదలు, ల్యాండ్‌స్లైడ్‌లకు కారణమవుతున్నాయి. సున్సరి, ఉదయ్‌పూర్, సప్తరి, సిరాహా, ధనుషా, మహోత్తరి, సర్లాహి, రౌతహట్, బరా, పార్సా, సింధులి, డోలఖా, రామెఛాప్, సింధుపాల్‌చోక్, కవ్రేపాలాన్‌చోక్, కాఠ్మాండూ, లాలిత్పూర్, భక్తపూర్, మక్వాన్‌పూర్, చిత్వాన్ జిల్లాల్లో హై రిస్క్ ఉందని హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. రెస్క్యూ ఆపరేషన్లకు నేపాల్ ఆర్మీ, ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్, నేపాల్ పోలీస్ అన్ని ప్రభావిత ప్రాంతాల్లో మోహరించాయి. కాఠ్మాండూ వ్యాలీలో ప్రధాన నది చుట్టుపక్కల గ్రామాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నివాసితులు, వాహనదారులు నదీ సమీపంలో ప్రయాణం చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్‌లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.




ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి మళ్లీ ముదిరింది. ఇటీవల నియమితుడైన ప్రధాని సెబాస్టియన్ లెకోర్ను తన మంత్రి వర్గాన్ని ప్రకటించిన కొద్ది గంటల్లోనే రాజీనామా చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అసలు ఎందుకు రాజీనామా చేశారనే విషయాలను ఇప్పుడు చూద్దాం. ఫ్రాన్స్ రాజకీయాలు మరోసారి సంక్షోభంగా మారాయి. కొత్తగా నియమితులైన ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకార్ను తన మంత్రివర్గాన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాజీనామా చేశారు. ఈ రాజీనామాతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్‌కు ఏడాది కాలంలో ఐదో ప్రధానమంత్రిని నియమించే సవాల్ ఎదురైంది. గత నెలలో ఫ్రాన్సిస్ బేరో విశ్వాస పరీక్షలో ఓడిపోవడంతో లెకార్ను ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. సెబాస్టియన్ కేవలం 27 రోజులు మాత్రమే పదవిలో ఉన్నారు. దీంతో ఆయన ఫ్రాన్స్ చరిత్రలో అతి తక్కువ కాలం పదవిలో ఉన్న ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు. లెకార్ను రాజీనామాకు కచ్చితమైన కారణాలు స్పష్టంగా తెలియనప్పటికీ, ఆయన మంత్రివర్గ ఎంపికపై వచ్చిన విమర్శలు కారణమని తెలుస్తోంది. ఆయన కొత్త మంత్రివర్గంలో 11 మంది మంత్రులు తమ పదవులను నిలబెట్టుకున్నారు. ఇందులో హోంమంత్రి బ్రూనో రిటైల్లో, విదేశాంగ మంత్రి జీన్–నోయెల్ బారోట్ వంటి కీలక వ్యక్తులు ఉన్నారు. దీంతోపాటు మాజీ రక్షణ మంత్రి బ్రూనో లీ మైర్ వంటి వారిని కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఈ ఎంపికలు పాత మంత్రివర్గానికి దాదాపు సమానంగా ఉండటంతో అన్ని వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. గత ఏడాది కాలంగా ఫ్రాన్స్.. రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఏ పార్టీ లేదా కూటమికి పార్లమెంటులో స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో ప్రధానమంత్రులు మైనారిటీ ప్రభుత్వాలను నడిపిస్తున్నారు. బేరో ఆయనకు ముందు మిచెల్ బార్నియర్‌లు కూడా విశ్వాస పరీక్షల్లో ఓడిపోయారు. బడ్జెట్ ప్రతిపాదనలకు పార్టీల మద్దతు లభించకపోవడంతో ఈ పరిస్థితి వస్తుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి. లెకార్ను రాజీనామాతో ఫ్రాన్స్ రాజకీయాలు మరింత అనిశ్చితిలో పడ్డాయి. బార్డెల్లా జాతీయ అసెంబ్లీని రద్దు చేసి, కొత్త ఎన్నికలు ప్రకటించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌ను కోరారు. లెకార్ను తన రాజీనామా నిర్ణయం గురించి మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో మాక్రాన్ ఎవరిని తదుపరి ప్రధానమంత్రిగా నియమిస్తారనే విషయాలు తేలాల్సి ఉంది.

## భారత్‌ను బెదిరించలేమని గుర్తించిన ట్రంప్ చివరకు.. సింగపూర్ మాజీ మంత్రి ఆసక్తికర కామెంట్



భారత్‌ను బెదిరించలేమని డొనాల్డ్ ట్రంప్ గుర్తించారని సింగపూర్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి వ్యాఖ్యానించారు. చివరకు మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారని సెటైర్లు పేల్చారు. బహుళ ధ్రువ ప్రపంచానికి ఇది నిదర్శనమని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సింగపూర్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి జార్జ్ ఇయో సెటైర్లు పేల్చారు. భారత్‌పై ఒత్తిడి పెంచడంలో విఫలమై చివరకు ప్రధాని మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. జాగ్రెబ్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'చైనాకు వ్యతిరేకంగా అమెరికాను ప్రయోగించొచ్చని భారత్ అనుకుంది. చైనాకు వ్యతిరేకంగా భారత్‌ను దింపుదామని అమెరికా అనుకుంది. ఇక ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యాను వదులుకునేందుకు భారత్ సిద్ధపడలేదు. ఆ తరువాత పాక్‌తో జరిగిన ఘర్షణల్లో అమెరికా మద్దతు తనకు లేదని భారత్‌కు అర్థమైంది. ఆ మాటకొస్తే.. ట్రంప్ స్వయంగా పాక్ ఆర్మీ చీఫ్‌ను శ్వేత సౌధానికి ఆహ్వానించారు. పాక్ ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించింది' 'కానీ భారత్ మాత్రం దృఢంగా ఒత్తిడులను ఎదుర్కొంది. దీంతో, భారత్‌ను బెదిరించలేమని ట్రంప్‌కు అర్థమైంది. చివరకు ట్రంప్ మోదీకి పుట్టిన రోజుశుభాకాంక్షలు తెలిపారు. థ్యాంక్యూ మై ఫ్రెండ్ అంటూ మోదీ రిప్లై ఇచ్చారు. అంటే.. ప్రస్తుతం మనముందు పూర్తి స్థాయి బహుళ ధ్రువ ప్రపంచం క్రమంగా ఆవిష్కృతం అవుతోంది' అని ఆయన ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులను విడమరిచి చెప్పారు. సింగపూర్ మాజీ మంత్రి గతంలో కూడా అమెరికా చర్యలను తప్పుపట్టారు. దశాబ్దాల పాటు కొనసాగిన స్వేచ్ఛా వాణిజ్యానికి ట్రంప్ సుంకాలు ముప్పుగా మారాయని అన్నారు. ప్రధాన సప్లై చెయిన్లు ధ్వంసమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. డబ్ల్యూటీఓ, ఎమ్ఎఫ్ఎన్ గుర్తింపులు లేని ఒకప్పటి ప్రపంచంవైపు ట్రంప్ మళ్లుతున్నారని అన్నారు. రాజకీయ లక్ష్య సాధనకు వాణిజ్యం ఓ ట్రంప్ కార్డుగా మారిందని అన్నారు. అమెరికాకు తనపై తనకు నమ్మకం సన్నగిల్లిందని అన్నారు. ఒకప్పుడు ప్రపంచవాణిజ్యంలో అమెరికా వాటా 40 శాతంగా ఉండేదని గుర్తు చేశారు. డబ్ల్యూహెచ్ఓ నిబంధనలను ఒంటి చేత్తో ప్రభావితం చేయగలిగిందని, ఇదంతా గత వైభవమని వ్యాఖ్యానించారు. ఇక గతేడాది సింగపూర్, ఇండియాలు తమ మధ్య దౌత్య బంధాన్ని సమగ్ర వ్యూహా త్మక భాగస్వామ్యంగా అప్‌గ్రేడ్ చేసుకున్న విషయం తెలిసిందే.




## రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొని..
## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచగా.. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 84,257.17 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,299.78) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 84,648.40 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. చివరికి 33.49 పాయింట్ల నష్టంతో 84,266.29 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.95 పాయింట్ల నష్టంతో 25,796.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70.77 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగుతోంది. రేపు సెలవు: గాంధీ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లు రేపు పనిచేయవు. మళ్లీ గురువారం ట్రేడింగ్ జరుగుతుంది.

# బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకుంటున్నారా? ఇది



పురాతన కాలం నుంచి బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం భారత్‌లో సాధారణ విషయం. గతంలో ఎక్కువగా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, వ్యక్తుల వద్ద బంగారాన్ని ఉంచి ప్రజలు రుణాలు తీసుకునేవారు. ఇప్పుడు బంగారం తాకట్టు పెడితే చాలు..రుణం ఇవ్వడానికి బ్యాంకులు తమ పనిదినాలలో సిద్ధంగా ఉంటున్నాయి. బ్యాంకులు చాలా రుణాలకు క్రెడిట్ స్కోరు, రుణగ్రహీత తిరిగి చెల్లించే ఆర్థిక సామర్థ్యం, మొదలైనవి పరిశీలిస్తాయి. అయితే, బంగారు రుణాలపై బ్యాంకులు అవేవి చూడవు. ఈ రుణాన్ని కొన్ని బ్యాంకులు కేవలం 45 నిమిషాల్లోనే అందజేస్తున్నాయి. రుణాలన్నింటిలోను బంగారంపై రుణం పొందడమే చాలా సులభం. ఇలాంటి రుణాలకు దరఖాస్తు చేసే ముందు కొన్ని విషయాలు తెలుసుకోవాలి, అవేంటంటే..బ్యాంకులు రుణాలిచ్చేటప్పుడు ఇల్లు, విద్యా, వాహనం, ఉత్పత్తి రంగం, వ్యాపారం ఇలాంటి అనేక అంశాల ఆధారంగా రుణాలు ఇస్తుంటాయి. అయితే, బంగారంపై రుణాలు పొందేవారిపై ఆ డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనే నియంత్రణ ఉండదు. రుణం ద్వారా పొందిన నిధులను ఎలాంటి అవసరానికైనా ఖర్చు పెట్టొచ్చు. పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులు, వ్యాపార ఖర్చులు, పాత అప్పులను చెల్లించడానికి, ముఖ్యమైన కుటుంబ వేడుకలకు బంగారు రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా, అత్యవసర పరిస్థితుల్లో తక్కువ వడ్డీకి లభించే బంగారంపై రుణం పొందడం మంచి అవకాశమని చెప్పొచ్చు. ఇతర రకాల రుణాలతో పోలిస్తే ఈ రుణం అర్హత, ప్రమాణాలు సరళమైనవి. రీపేమెంట్ ఆప్షన్లు అనువైనవి. ఏ ఇతర రుణంతో పోల్చి చూసినా బంగారు రుణాలపై వడ్డీ తక్కువే ఉంటుంది. అయితే, ఈ రుణం తీసుకునేవారు వివిధ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ఆఫర్లను పోల్చిచూసుకోవాలి. కొన్ని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులు 8.80% నుంచి ఈ రుణాలు అందజేస్తున్నాయి. తాకట్టు పెట్టే బంగారం పరిమాణాన్ని బట్టి బ్యాంకులు రూ.1500 నుంచి రూ.1.50 కోట్ల వరకు రుణంగా అందజేస్తున్నాయి. తిరిగి చెల్లించే కాలవ్యవధి 3 నెలల నుంచి 4 ఏళ్ల వరకు ఉంటుంది. వడ్డీ రేట్లు, మొత్తం రుణ ఆమోదం, ఈఎంఐల కాలవ్యవధి వివిధ బ్యాంకుల్లో వేర్వేరుగా ఉండొచ్చు. రుణం ఎంత శాతం? ప్రస్తుతం బంగారం ఆల్-టైం హైలో ఉండడంతో తాకట్టుపై ఎక్కువగానే రుణం లభిస్తోంది. మంజూరయ్యే రుణం..బంగారం స్వచ్ఛతపై ఆధారపడి ఉంటుంది. బంగారం స్వచ్ఛత తప్పనిసరిగా 18 నుంచి 24 క్యారెట్ల మధ్య ఉండాలి. ఆ అభరణాలకు విలువైన రాళ్లు కలిగి ఉన్నా సరే వాటి బరువును లెక్కించరు. మీకు బ్యాంకులు ఇచ్చే రుణం బంగారం విలువపై 70% వరకు మాత్రమే ఉంటుంది. బ్యాంకులు, బంగారం ధరను బట్టి రుణ మొత్తాన్ని నిర్ణయిస్తాయి. కొన్ని సంస్థలు అదే రోజు ధరను పరిగణనలోకి తీసుకుంటే, మరికొన్ని సంస్థలు వారం లేదా పక్షం పాటు సగటు బంగారం ధరను పరిగణనలోకి తీసుకుంటాయి. దరఖాస్తుదారులను వ్యక్తిగత రుజువులుగా పాన్ కార్డు, ఆధార్ కార్డులను అడుగుతాయి. రుణాన్ని ఎలా చెల్లించొచ్చు? చాలా బ్యాంకులు ఇతర రుణాల మాదిరిగానే బంగారంపై రుణాలకు ఈఎంఐల సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అంటే, కొన్ని నెలలు అసలు, వడ్డీ కలిపి సమాన వాయిదాలుగా చెల్లించొచ్చు. ప్రతీ నెలా వేతనం ఉండే ఉద్యోగులకు ఇది బాగుంటుంది. ప్రతి నెల ఈఎంఐ చెల్లించలేనివారు(రైతులు, సీజనల్ వ్యాపారస్తులు, మొదలగువారు) మెచ్యూరిటీ సమయంలో ఒకేసారి అసలు, వడ్డీ కలిపి చెల్లించే వెసులుబాటు కూడా ఉంది. అంతేకాకుండా, కొన్ని బ్యాంకులు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని ఇస్తున్నాయి. అంటే, బ్యాంకులు ఈ రుణాన్ని ఒక ప్రత్యేక ఖాతాలో వేస్తాయి. రుణగ్రహీత ఆ ఖాతా నుంచి వినియోగించిన మొత్తానికి మాత్రమే వడ్డీ చెల్లించాలి. ఇటువంటి సౌకర్యం స్వయం ఉపాధి, ఉద్యోగస్తులకు అనువైంది. బంగారు రుణాల ముందస్తు చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. రుణాన్ని గడువుకు ముందే ఎలాంటి అదనపు రుసుము లేకుండా చెల్లించొచ్చు. కొన్ని రుణ సంస్థలు..నిర్ణీత మొత్తాన్ని చెల్లిస్తే, తాకట్టుగా అందించిన బంగారంలో కొంత భాగాన్ని తిరిగి తీసుకోవడానికి కూడా అనుమతిస్తున్నాయి. రుణం డిఫాల్టయితే..అత్యవసర పరిస్థితుల్లో బంగారంపై రుణం త్వరగానే మంజూరవుతుంది. కానీ, చెల్లింపులపై డిఫాల్ట్ అయినప్పుడు బ్యాంకు నోటీసు ఇచ్చి ఆ తర్వాత బంగారాన్ని వేలం వేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రుణగ్రహీత బంగారంపై అనుకూల రేటును పొందలేరు. కాబట్టి, ఇటువంటి సమయాల్లో బకాయిని చెల్లించడానికి కాస్త ఎక్కువ సమయం ఇచ్చే రుణ సంస్థను ఎంచుకోవడం మేలు. రుణాన్ని రీ-షెడ్యూల్ చేయమని కూడా బ్యాంకును అభ్యర్థించొచ్చు. తాకట్టు బంగారం సురక్షితమేనా..మీకు రుణం కావలసినప్పుడు బ్యాంకు బంగారాన్ని హామిగా తీసుకుంటుంది. ఆ బంగారాన్ని కొన్ని నెలలు/ఏళ్లపాటు సురక్షితంగా భద్రపరచాల్సి ఉంటుంది. మీరు తాకట్టు పెట్టిన బంగారాన్ని బ్యాంకు/ఆర్థిక సంస్థ సురక్షితమైన ప్రదేశం(స్ట్రాంగ్ రూం)లో భద్రపరుస్తుందా లేదా అని మీరు గమనించాలి. రుణ సంస్థలు..దోపిడీ, అగ్నిప్రమాదం, విద్రోహ చర్యలు వంటి ఏదైనా దురదృష్టకర సంఘటనలను నిరోధించడానికి తప్పనిసరిగా బీమాతో పాటు సురక్షితమైన వ్యవస్థలను కలిగి ఉండాలి. ముఖ్యంగా, రుణ సంస్థలు అధునాతన సీసీటీవీ నిఘా వ్యవస్థతో పాటు అత్యాధునిక డిజిటల్ వాయిస్/వీడియో రికార్డింగ్ సౌకర్యాలు కలిగి ఉండాలి. అందుచేత, మీ తాకట్టు బంగారం నిశ్చింతగా, భద్రంగా ఉండడానికి ఆర్‌బీఐ నియంత్రణ, నియమాలకు కట్టుబడి ఉండే బ్యాంకు/ఆర్థిక సంస్థనే ఎంచుకోవాలి. బంగారు రుణాలిస్తున్న కొన్ని రుణ సంస్థలు అనేక అక్రమ పద్ధతులు అవలంబిస్తున్నట్లు %=దీ×% ఈ మధ్యన గుర్తించింది. కొన్ని సంస్థలు రుణాల జారీకి థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలున్నాయని, రుణం డిఫాల్టయినప్పుడు ఆభరణాల వేలం సమయంలో పారదర్శకత పాటించడం లేదని %=దీ×% తెలిపింది. ఇలాంటి విషయాల్లో ఆర్థిక సంస్థలు సక్రమంగా లేనప్పుడు రుణగ్రహీత తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి, గైడ్‌లైన్స్ కచ్చితంగా అనుసరిస్తున్న ఆర్థిక సంస్థలను ఎంచుకోవడం మంచిది.




### నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)లో ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజులు మారబోతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు...

### ఎన్ఎస్ఈలో మంగళవారం బీఎస్ఈలో గురువారం
### ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజుల్లో మార్పులు
### ఆమోదం తెలిపిన సెబీ.. సెప్టెంబరు 1 నుంచి అమలు

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)లో ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజులు మారబోతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు గురువారం కాగా, మంగళవారానికి మార్చేందుకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. అలాగే, బీఎస్ఈలో ప్రస్తుతం ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు మంగళవారం కాగా, గురువారానికి మారనుంది. 2025 సెప్టెంబరు 1న లేదా ఆ తర్వాత ముగియనున్న కొత్త ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టులన్నింటికీ ఈ మార్పు వర్తించనుంది. ఆగస్టు 31న లేదా అంతకంటే ముందు ముగియనున్న కాంట్రాక్టులకు మాత్రం ప్రస్తుత ముగింపు షెడ్యూలే వర్తిస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలు స్పష్టం చేశాయి. వచ్చే నెల 1 నుంచి ఇండెక్స్ ఫ్యూచర్స్‌పై కొత్త వీక్లీ కాంట్రాక్టులను ప్రవేశపెట్టబోవడం లేదని బీఎసఈ వెల్లడించింది. అలాగే, ఇప్పటికే ప్రవేశపెట్టిన కాంట్రాక్టుల్లో లాంగ్ డేటెడ్ ఇండెక్స్ ఆప్షన్‌తో కూడిన వాటికి కూడా ప్రస్తుత షెడ్యూల్‌లో మార్పు ఉండదని ఎక్స్ఛేంజీలు తెలిపాయి.

ముగింపు రోజుల్లో మార్పు ప్రక్రియ సాఫీగా జరిగేందుకు వీలుగా ఎక్స్ఛేంజీలు సమగ్ర వివరాలతో కూడిన సర్క్యులర్‌ను త్వరలోనే విడుదల చేయనున్నాయి. ఎక్స్ఛేంజీల్లో అన్ని ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజును మంగళవారం లేదా గురువారానికి పరిమితం చేయాలంటూ గత నెలలో సెబీ ఆదేశించింది. అలాగే, ఏదైనా కాంట్రాక్టును ప్రవేశపెట్టేటప్పుడు లేదా ముగింపు రోజును మార్చేటప్పుడు తన అనుమతి తీసుకోవాలని ఎక్స్ఛేంజీలను సెబీ కోరింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టు ముగింపు రోజుల్లో ఎక్స్ఛేంజీలు కోరిన మార్పులకు సెబీ తాజాగా ఆమోదం తెలిపింది.

# దిగొచ్చిన పుత్తడి..

### తులంపై రూ.1,200 తగ్గుదల..
### లక్ష రూపాయలకు ధర




బంగారం ధరలు దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.1,200 దిగొచ్చి రూ.1,00, 170గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర లక్ష రూపాయల దిగువకు పడిపోయింది. పదిగ్రాముల ధర రూ.1,100 తగ్గి రూ.99,450కి చేరుకున్నది. ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో మదుపరులు అప్రమత్తతకు మొగ్గుచూపారని, దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆభరణాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. కానీ, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. కిలో వెండి రూ.100 అందుకొని రూ.1,07,200కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,380.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, వెండి 36.47 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు తన పరపతి సమీక్ష సమావేశం కంటే ముందురోజు అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడం విశేషమని గాంధీ చెప్పారు. అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం కూడా ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు.

# పెసరుపప్పు పకోడి..

**తయారీ విధానం**

కావలసిన పదార్థాలు

పెసరుపప్పు : ఒక కప్పు
అల్లం : ఒక అంగుళం ముక్క
పచ్చిమిర్చి : రెండు
ఉల్లిపాయ : ఒకటి
కరివేపాకు : రెండు రెమ్మలు
కొత్తిమీర తరుగు : కొద్దిగా
పసుపు : పావు టీస్పూన్
గరం మసాలా : అర టీస్పూన్
కారం : అర టీస్పూన్
జీలకర్ర : ఒక టీస్పూన్
వాము : పావు టీస్పూన్
ఉప్పు : రుచికి తగినంత
నూనె : వేయించడానికి సరిపడా

తయారీ విధానం

పెసరుపప్పును శుభ్రంగా కడిగి.. ఒక గంటసేపు నానబెట్టాలి. నీళ్లను వంపేసి.. పప్పును మిక్సీజార్‌లోకి తీసుకోవాలి. అందులో అల్లం ముక్క వేసి.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. ఓ గిన్నెలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకుతోపాటు కొత్తిమీర తరుగు, జీలకర్ర, వాము, ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. అందులోనే మిక్సీ పట్టుకున్న పెసరుపప్పును కూడా వేసుకొని మరోసారి బాగా కలపాలి. స్టవ్‌పైన కడాయి పెట్టి.. డీప్‌ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత.. మంటను సిమ్‌లో పెట్టుకొని, పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ పకోడీలుగా వేసుకోవాలి. కడాయి నిండుగా పకోడీలు వేసుకున్న తర్వాత.. మంటను మీడియం ఫ్లేమ్‌లోకి మార్చుకోవాలి. పకోడీలను గంటెతో కలుపుతూ.. రెండు వైపులా ఎర్రగా, కరకరలాడేలా వేయించుకుని వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. వర్షం పడుతున్నప్పుడు వీటిని వేడివేడిగా.. గ్రీన్ చట్నీ లేదా టమాటా సాస్‌తో కలిపి తింటే అద్భుతంగా ఉంటాయి.



# కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్

కావలసిన పదార్థాలు:
కీరదోస: ఒకటి
జీడిపప్పులు: పది
పచ్చిమిరపకాయలు: రెండు లేదా
మిరియాల పొడి: పావు స్పూను
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
ఉప్పు: రుచికి సరిపడా

తయారీ విధానం.. జీడిపప్పుల్ని ఒక గిన్నెలో వేసి వేడినీళ్లు పోసి పది నిముషాలు నానబెట్టాలి. ఇంతలో కీరదోసకాయని శుభ్రంగా కడిగి సన్నని ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలను కూడా ముక్కలు చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మిక్సీలో వేసి మెత్తగా పట్టాలి. తినే ముందు ఈ మిశ్రమాన్ని కీరదోస ముక్కల్లో వేసి బాగా కలపాలి. చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్ సిద్ధమైనట్టే. ఇక్కడ పచ్చిమిర్చి బదులు మిరియాల పొడిని కూడా వాడుకోవచ్చు. ఆ రుచి కూడా బాగానే ఉంటుంది. ఏది వాడినా ముక్కలకు మిశ్రమాన్ని తినేముందు మాత్రమే కలపాలి. లేకపోతే నీరు నీరుగా అవుతుంది. ఇది గుర్తుంచుకుంటే చాలు!



# తీపి బోండాలు



కావలసిన పదార్థాలు

మినుప పప్పు: ఒక కప్పు, బియ్యం: పావు కప్పు, బెల్లం తురుము: అరకప్పు, యాలకుల పొడి: పావు టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా, వంటసోడా: చిటికెడు.

తయారీ విధానం.. మినుప పప్పు, బియ్యం బాగా కడిగి అయిదు గంటలపాటు నానబెట్టాలి. వీటితోపాటు బెల్లం తరుము కూడా మిక్సీలో వేసి.. నీళ్లు పోయకుండా మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమంలో యాలకుల పొడి, వంటసోడా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండి మిశ్రమంతో చిన్నచిన్న బోండాలు వేసుకుని, దోరగా కాల్చుకుంటే నోరూరించే తీపి బోండాలు సిద్ధం.

# ఆ తిక్క అలా కుదరాల్సిందే!



చేతిలో ఫోన్ ఉండటం ఆలస్యం... వరసగా ఆన్‌లైన్‌లో ఆర్డర్‌లు పెట్టేస్తోంది నేటి యువత. దిల్లీలోని 'పీఎస్ అపార్ట్‌మెంట్'లో ఉన్న ఓ ఫ్లాట్‌లోనివాళ్లకి ఆ వ్యసనం మరీ ఎక్కువైనట్టుంది. రోజుకి 10-15 ఆర్డర్‌లకి చెందిన వస్తువులు వాళ్ల ఇంటిని వెతుక్కుంటూ వచ్చేవట. 'ఇలా రోజుకి పదిహేనుసార్లు ఆ ఇంటికి వెళ్లిరావడం నా వల్ల కావట్లేదు బాబోయ్' అంటూ ఫ్లాట్ ఓనర్‌ల సంఘానికి ఫిర్యాదు చేశాడట- డెలివరీ బాయ్స్ నుంచి వాటిని ఆ ఇంటికి చేర్చే సెక్యూరిటీ గార్డు. దాంతో ఆ సంఘం 'ఫ్లాట్‌లో ఉండేవాళ్లు ఎవరైనా ఒకట్రెండు డెలివరీలు మాత్రమే వచ్చేట్టు చూసుకోగలరు' అంటూ నోటీసులు జారీ చేసింది. ఇంతటికీ కారణమైన- పదిపదిహేను ఆర్డర్‌లు చేస్తూ వచ్చిన- ఫ్లాట్ ఓనర్‌కి ఈ పరిణామంతో నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టయ్యింది. ఆన్‌లైన్‌లో తనకెవరైనా మద్దతిస్తారని భావించాడేమో... ఆ అపార్ట్‌మెంట్ నోటీసుని 'ఎక్స్' ఖాతాలో పెట్టి 'చూశారా... మా అసోసియేషన్ వాళ్ల జులుం' అని వాపోయాడు. కానీ జరిగింది వేరు. ఎక్స్‌లో ఎవరూ జాలిచూపకపోగా 'మీ పిచ్చికి ఇంతకన్నా మర్యాదగా ఎవరు పరిష్కారం చూపిస్తారు?' అంటూ ఎదురు మందలించసాగారు. చూస్తుండగానే అది కాస్తా వైరలైపోయింది. ఒకరిద్దరు కాదు, సుమారు ఐదు లక్షలమంది దాన్ని రీట్వీట్ చేసి మరీ అసోసియేషన్‌ని సమర్థించారట!

# మామిడి ఆకుల టీ.. మెదడు ఆరోగ్యానికి బెస్ట్ మెడిసిన్.. ఎలా తాగాలంటే





మామిడి ఆకులకు హిందూ మతంలో విశిష్ట స్థానం ఉంది. పండగలు, శుభకార్యాలు, పూజ ఏ సందర్భం అయినా మామిడి ఆకులను గుమ్మాలకు తోరణాలుగా కడతారు. అయితే ఈ మామిడి ఆకులో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. మామిడి ఆకును ఆయుర్వేదంలో, సాంప్రదాయ వైద్యంలో అనేక రకాలుగా ఉపయోగిస్తారు. మామిడి ఆకు టీ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటి? టీ తయారీ విధానం తెలుసుకుందాం.. మామిడి ఆకును ఆయుర్వేదంలో అనేక చికిత్సా పద్ధతులలో భాగంగా ఉపయోగిస్తున్నారు. పురాతన కాలం నుంచి ప్రజలు దీనిని వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా మామిడి ఆకు ఆరోగ్య ప్రయోజనాలపై అనేక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. వాటిలో కొన్ని ఈ ఆకును తినడం వల్ల మెదడు కణాలను తిరిగి పెంచడంలో అనేక విధాలుగా సహాయపడుతుందని చూపించాయి. ఈ విషయంలో మరిన్ని పరిశోధనలు అవసరం.. అయితే వేల సంవత్సరాలుగా ఆయుర్వేదం ఇదే విషయాని వెల్లడిస్తోంది. మామిడి ఆకులో మాంగిఫెరిన్, కాటెచిన్స్ , క్వెర్సెటిన్ వంటి పాలీఫెనోలిక్ సమ్మేళనాల సమృద్ధిలో ఉన్నాయి. ఈ సమ్మేళనాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ , యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది జ్ఞాపకశక్తి క్షీణత, మానసిక అలసట, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారకం. వీటి నుంచి రక్షణ ఇస్తాయి మామిడి ఆకులు . అంతేకాదు ఈ ఆకులలో పుష్కలంగా లభించే మాంగిఫెరిన్, ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా సహజ కవచంగా పనిచేస్తుంది. వీటిల్లో ఉన్న పాలీఫెనోలిక్ సమ్మేళనాల శోథ నిరోధక స్వభావం మెదడులోని మైక్రోఇన్ఫ్లమేషన్‌ను శాంతపరచడంలో సహాయపడుతుంది. మామిడి ఆకులో ఉన్న ఈ లక్షణాలు నాడీ వ్యవస్థ ఆరోగ్యం , పనితీరుకు మద్దతు ఇస్తాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 2024లో ఆరోగ్యంగా ఉన్న పెద్దవారిపై ఒక అధ్యయనం చేశారు. ఇందులో పెద్దలకు 300 %ఎస్త్ర% మోతాదులో మామిడి ఆకుల టీని ఇచ్చి పరీక్షించారు. ఈ ఫలితం మెదడు పనితీరుపై అద్భుతమైన ప్రభావాన్ని చూపించింది. 2025 అధ్యయనంలో యువకులపై నిర్వహించిన మరో అధ్యయనంలో తక్కువ మోతాదులో మామిడి ఆకు సారం ఇచ్చారు. వీరిలో వేగవంతమైన ప్రాసెసింగ్, మెరుగైన మానసిక వశ్యత, గందరగోళ భావనలు తగ్గాయని తేలింది. మెదడు ఆరోగ్యానికి మించి మామిడి ఆకుల ప్రయోజనాలు మెదడు పని తీరుని పెంచే సామర్థ్యంతో పాటు, సాంప్రదాయ వైద్యం , అభివృద్ధి చెందుతున్న ఆధునిక పరిశోధనలు రెండూ మామిడి ఆకులను శరీరానికి సహజ శక్తి కేంద్రంగా గుర్తించాయి. మధుమేహాన్ని నిర్వహించడానికి ఆయుర్వేదంలో మామిడి ఆకులు చాలా కాలంగా ఉపయోగించబడుతున్నాయి. యాంటీఆక్సిడెంట్లలో దీనిలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడం, ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెను రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు మామిడి ఆకుల సారం జీవక్రియను పెంచుతుందని.. శరీర కొవ్వును నిర్వహించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. మామిడి ఆకుల టీ ఎలా తీసుకోవాలంటేమామిడి ఆకు టీ: కొన్ని తాజా మామిడి ఆకులను నీటిలో మరిగించడం ద్వారా.. సాధ్యమైనంత మంచి ప్రయోజనాలను పొందవచ్చు. టీ తయారు చేయడానికి 4-5 లేత ఆకులను కడిగి, 1.5-2 కప్పుల నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి. మూత పెట్టి మరో 5 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత వడకట్టి, నిమ్మకాయ లేదా తేనె కలిపి వేడిగా తాగండి. మామిడి ఆకుల పొడి: మామిడి ఆకుల పొడిని.. లేదా రసాన్ని.. రసాలతో లేదా గోరువెచ్చని నీటిలో కలుపుకుని తీసుకోవచ్చు. అయితే మామిడి ఆకు టీ లేదా సారాలను మితంగా తీసుకోవడం సురక్షితం. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న వైద్యం తీసుకుంటూ మందులు తీసుకుంటున్న వారు ఈ మామిడి ఆకుల టీని తీసుకునే ముందు వైద్య సహాయం తప్పనిసరి.

## జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కందుల సదాశివ్



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 06 (అక్షరం న్యూస్) హైదరాబాద్ లోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో , రాష్ట్ర జనరడిల్ సెక్రటరీగా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన. చర్లపల్లి సురేష్ గౌడ్ , మరియు జిల్లా అధ్యక్షునిగా కనగర్తి గ్రామానికి చెందిన కందుల సదాశివ లను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కందుల సదాశివ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా, బీసీ హక్కుల కోసం, విద్యలో, ఉద్యోగాల్లో, చట్టసభల్లో ఇలా అన్ని రంగాల్లో న్యాయంగా బీసీలకు దక్కాల్సినటువంటి హక్కుల కోసం నా శాయ శక్తులా పోరాడతానని బీసీల కోసం అనుకున్న లక్ష్యం చేరేంతవరకు వెనకడుగు వేసేది లేదని నాకు బీసీ హక్కుల కొరకై నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నటువంటి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, బిక్షపతి గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యమంగా ఉద్యమిద్దాం

**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**బీసీ ఐక్యవేదిక భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 6 /అక్షరం న్యూస్ : పట్టణంలోని స్థానిక కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు బిసి ఐక్యవేదిక సమావేశం బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి అన్ని బీసీ కులాల అధ్యక్షులు కార్యదర్శులు హాజరవ్వటం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించడం జరిగింది. ఎంతోకాలంగా బీసీలకు అన్యాయమే జరుగుతుందని, మనము మన హక్కులను సాధించుకోవడంలో వెనకబడి ఉన్నామని, కాబట్టి ఈ సరి ఎన్నికల్లో మన సత్తా సాటి మన బలం ఎంతో చూపి సందర్భం వచ్చింది కాబట్టి బీసీలంతా ఒక తాటి మీదకు వచ్చి అక్టోబర్ లో జరగబోయే ఎన్నికల్లో అన్నిచోట్ల మన అభ్యర్థులను నిలబెట్టి, మన ఓట్లు మనమే వేసుకొని మన సత్తా చాటాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు (టీవీ), కడియం రామాచారి, తాళ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు అనుకోదు నరసింహ చారి, సహాయ కార్యదర్శి మేకల మల్లు బాబు యాదవ్,కోశాధికారి కోపనాతి శాంతారావు, ప్రచార కార్యదర్శి విజ్జిగిరి రాజా కిరణ్, మరియు ముఖ్య నాయకులు అనుమల గంగాధర్ రావు, కొమ్మనాపల్లి ఆదినారాయణ, వాటాడి దుర్గారావు,ఏకుల రామచంద్ర రావు, రాగం నిర్మలానందం, గండేపల్లి హనుమంతరావు, రాజమండ్రి సన్యాసి రావు, తమ్ము జగన్, మల్లాడి చక్రి, వేముల వెంకటేశ్వరరావు, బండారు వెంకట్రావు, అప్పలరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి మృతి



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 6/అక్షరం న్యూస్ :- ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసు కుని ఓ వ్యక్తి మృతి చెంది న ఘటన కేసముద్రం మండలంలో పిక్ల తండాలో చోటుచేసు కుంది. కేసముద్రం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి కేసముద్రం మండలం పిక్లా తండకు చెందిన గుగులోత్ భాస్కర్ తండ్రి బాలాజీ 40 (సం) వృత్తి వ్యవసాయం ఇతనికి ఇద్దరు కుమారులు అందులో ఒకరు ఎన్ఐటి లో బీటెక్ చదువుతున్నాడు, ఇంకొకరు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు.అతనికి పీక్ల తండా శివారులో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు పిల్లల చదువులకు డబ్బులు సరిపోక గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం రాత్రి 9:30 గంటలకు అందరూ భోజనం చేసి పడుకొని తెల్లవారు జామున 5 గంటలకు భాస్కర్ భార్య లేచి చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టంలో ఆమె చీరతో ఉరివేసుకొని ఉన్నాడు. అని భాస్కర్ భార్య గుగులోతు సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది అని ఎస్సై తెలిపారు.

# అక్రమ లంబాడా సమస్యపై సుదీర్ఘ ధర్మ యుద్ధానికి సిద్ధమైన ఆదివాసులు

- ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా పూనేం శ్రీనివాస్ ఎన్నిక
- నవంబర్ 16న లక్షలాది మందితో చలో ఉట్నూర్ కి పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 6/ అక్షరం న్యూస్ : చట్టబద్ధతలేని లంబాడా మరియు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ఆదివాసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని ఈ విషయంపై దీర్ఘకాలిక ఉద్యమానికి అన్ని ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి మహిళ సంఘాలు సంఘటితమై దీర్ఘకాలిక సమరశీల పోరాటాల సిద్ధమవుతున్నట్లు ఆదివాసి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పునే%శీ% మ్ శ్రీనివాస్ తెలిపారు

భద్రాచలంలో జరిగిన ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పలువురు వక్తలు చట్టబద్ధతలేనిలంబాడాలు మరియు మైదాన ప్రాంత తెగులు అక్రమ పద్ధతుల్లో ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల ఇది చారిత్రిక తప్పిదమని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ చర్య నాడు జరిగిందని ఈ సంఘటనను తిరిగి సరి చేయాల్సిన బాధ్యత నేటి పాలకవర్గాల పై ఉందని సభా వేదిక తరపున పరువు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండో ఆర్యన్ మైదాన ప్రతి గిరిజనులు వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాలుగా అనగా చౌహన్, రాజపుటు, బంజారా సుగాలి కైతలంబాడి ఉన్న వీరు ఆదివాసి సమాజంలో హక్కులు రిజర్వేషన్లు ఉద్యోగ ఉపాధి సహజ వనరులు భూమి తదితర గత 50 సంవత్సరాలుగా అక్రమ పద్ధతిలో అనుభవిస్తున్నారని వెంటనే వారిని ఎస్టీ జాబితాలో తొలగించుటకు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతమైనటువంటి ఆదివాసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. నేటి నుంచి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నీతిగా నిజాయితీగా నిబద్ధతతో శాంతియుతంగా ఉద్యమ ప్రణాళిక చేపడతామని జాబ్ చైర్మన్ పుణ్యం శ్రీనివాస్ తెలిపారు. భద్రాచలంలోని ఆదివాసి అభిదేవంలో జరిగిన ఈ సమావేశంలో పలు సమరాల నాయకులు పాల్గొని వారికి అభిప్రాయాన్ని ప్రజాస్వామ్యత%శీ% గ తెలియపరిచారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ సలహాదారులుగా కొరసా వెంకటేశ్వర్లు, సో%శీ%దే వీరయ్య, చందా లింగయ్య దొర, రమణాల లక్ష్మయ్య, చిట్టిబాబు, గుండు శరత్, కల్లూరి జయ బాబు ఎన్నికవ్వగా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా పునే%శీ% శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వట్టం ఉపేందర్ వైస్ చైర్మన్ లుగా కోవా దౌలత రావుముఖాసి,

పాయ%శీ% సత్యనారాయణ, ముర్ల రమేష్, వాసం రామకృష్ణ దొర, నరసింహమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముర్రం వీరభద్రం, మడి సాయిబాబు(కోశాధికారి), నాగరాజు, సమ్మయ్య, సర్వేష, మహిళా ప్రతినిధులుగా కుంజా రమాదేవి ,కణితి రాధా జాయింట్ యాక్షన్ కమిటీ అధికార ప్రతినిధులుగా ఉకే రవి, సోయ%శీ% కన్నరాజు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కురసా నరేష్, రాయ్ సిడం జంగ్ పటేల్, జగ్గా పుల్లయ్య, పాయం రవి వర్మ, పునేం కృష్ణ, పూనం వీరభద్రం, కొమరం కుమార్, సోడే వెంకట్, కడప వామన్ రావు, రామారావు, చందా నరసింహారావు, కనక యాదవరావు, విద్యార్థి మహిళ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ లు అనుబంధంగా పనిచేస్తాయని వారందరితో ఈ యొక్క డిమాండ్ ని సాధిస్తామని ఈ సందర్భంగా వక్తులందరూ పేర్కొన్నారు. తొలత రాణి దుర్గావతి విగ్రహానికి పూలమాలలు వేసి నీవాలి అర్పించారు. కోయ, గోండు , కొండారెడ్డి, నాయక పోడు, చెంచు, మన్నువారు,అంధ,తోటి తెగల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తు కార్యచరణ 2025 నవంబర్ 16న జరిగే చలో ఉట్నూర్ ద్వారా ఆదివాసి సమాజానికి తెలియపరుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరాల రవికుమార్ అధ్యక్షతన భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 6/ అక్షరం న్యూస్: జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరాల రవికుమార్ అధ్యక్షతన భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం రెడ్డి సత్రం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు

ఈ సందర్భంగా గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం లో సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు, అదే విధంగా పార్టీ కోసం అధికారం లేనప్పటి నుండి ఎంతో కష్టపడ్డ కార్యకర్తలను విస్మరించవద్దని శాసనసభ్యులకు తెలియచేయడం జరిగింది.

శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈరోజు భద్రాచలం నిర్వహించబడుతుందని తెలిపారు. నియోజకవర్గం లో నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు.

ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలను వారు కూడా గుర్తించాలని జిల్లా పార్టీ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు, నల్లపు దుర్గాప్రసాద్, నాగ సీతారాములు, మోటుకూరి ధర్మారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా గ్రంధాలయం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవి కుమార్, పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ చింతిరాల సుధీర్, యడారి ప్రదీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, వీరమాచనేని వినీల్, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బొల్లె డినర్జన్, సీనియర్ నాయకులు లంక శ్రీనివాసరావు, సరేళ్ళ నరేష్, ఏ యమ్ సి చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఇర్ప శాంత తదితర నియోజకవర్గం ముఖ్య నాయకులు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై ఎస్ ఆర్ నగర్ వాసి గ్రూప్ -1 ర్యాంకర్ కు ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 6/ అక్షరం న్యూస్ : పట్టణంలోని వైయస్సార్ నగర్ లో నివాసం ఉంటున్న యడారి రేవంత్ గ్రూప్-1 కు ఎంపికై డిపిఓ పోస్టుకు సెలెక్ట్ అవడం జరిగింది. ఈ క్రమంలో వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ వాసులు రేవంతును ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు

వైయస్సార్ నగర్ లోని కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి నివాస గృహంలో జరిగిన సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ...యడారి రేవంత్ వైయస్సార్ నగర్ కి ఆదర్శమని ప్రశంసించారు. పిల్లలు ఇటువంటి యువతను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తొలి ప్రయత్నం లోనే గ్రూపు-1 సాధించటం సంతోషంగా ఉందని, తాను ఇంటి వద్దనే ఉండి పరీక్షకు సన్నద్ధమైనట్లు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే తప్పకుండా సత్ఫలితాలు ఉంటాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కోశాధికారి నామాల సత్యనారాయణ, కార్యదర్శులు కాల్వ అప్పారావు, కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి తోకల చిన్న పాపయ్య, బి.బాబురావు, వై.వి.రమణ మాస్టారు, బండారు మావో కుమార్, శీలం శ్రీనివాసరెడ్డి, ద్రాక్ష విద్యాసాగర్, జి.రాంబాబు, సి.హెచ్ శ్రీనివాస్, మహిళా కమిటీ సభ్యులు భూలక్ష్మి,ఝాన్సీ,రజిని, శైలజ తదితరులు పాల్గొన్నారు

## టోల్ ప్లాజా వద్ద రూ.24.44 లక్షల విలువగల గుట్కాల పట్టివేత

జనగామజిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) అక్టోబరు 06: హైదరాబాద్ నుండి వరంగల్ కు బొలెరో గూడ్స్ క్యారియర్ మ్యాక్స్ వాహనంలో గుట్టు చప్పుడుగా తరలిస్తున్న రూ.24.44 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లను (పొగాకు ఉత్పత్తులు) వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో పాటు రఘునాథపల్లి పోలీసులు సోమవారం జాయింట్ అపరేషన్ నిర్వహించి పట్టుకున్నారు. హైదరాబాద్ నుండి వరంగల్ కు గుట్కా ప్యాకెట్లను బొలెరో వాహనంలో తరలిస్తున్నరన్న పక్కా సమాచారం మేరకు హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న రఘునాథపల్లి కోమల్ల టోల్ ప్లాజా వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులతో పాటు రఘునాథపల్లి పోలీసులు సంయు క్తంగా వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలో గుట్కా ప్యాకెట్లు లభ్యం కావడంతో వాటిని వాహనంలో తరలిస్తున్న వరంగల్ బట్టల బజార్ కు చెందిన జాలం సింగ్, రాజ్ పురోహిత్ జబ్బర్ సింగ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని పంచనామా నిర్వహించి గుట్కా ప్యాకెట్లను స్వాధీనపరచుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు.

# స్టేట్ ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ గా గణేష్ ఎంపిక



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 06: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కందగట్ల గణేష్ ను హైదరాబాద్ జటాదర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు స్టేట్ ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్గా ఎంపిక చేశార . సికిందరాబాద్ లో ని హరిహర కళాభవన్ లో శుక్రవారం అవార్డును అందజేశారు. అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించ కొని వెల్ది మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ తో పాటు సహచర ఉపాధ్యాయులు గణేష్ ను సోమవారం సన్మానించారు. కార్యక్రవ 0లో ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గడ్డం జయశ్రీ, ఉపాధ్యాయులు మల్లం శ్రీధర్, గాజర్ల రుద్రమదేవి. పాలకు ర్తి వినీల, సౌజన్యప్రియ, కట్టా రాజు, పార్వతి, సహనాసుల్తానా, విజయ, మోహన్ రా వు, శశికుమారి, కాసం మాలతి తదితరులు పాల్గొన్నారు

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య..

- **న్యాయమూర్తిపై దాడి పట్ల ఖండన.**
- **జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 6 / అక్షరం న్యూస్ – : సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడు తూ న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు, సామాజిక ఉద్యమకారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన అమానుష దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు, మొత్తం న్యాయవ్యవస్థపై, న్యాయ స్వాతంత్ర్యంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని మేము ఖచ్చితంగా భావిస్తున్నామని, ఈ దుశ్చర్య న్యాయవృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన కుట్రగా భావించాలని, మేము దీనిని కఠినంగా ప్రతిఘటిస్తున్నామన్నారు. న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని ప్రజలందరూ న్యాయవ్యవస్థను విశ్వసిస్తూ ప్రజలందరూ నిరసన తెలపాలని కోరారు. న్యాయమూర్తులపై దాడి అంటే, న్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై దాడి. అందువల్ల, న్యాయవృత్తి గౌరవం రక్షణలో మనమందరం ఏకమై నిలుద్దామని, మతోన్మాదుల దుశ్చర్యలు నశించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్నిక లోపే అభివృద్ధి పనులు పూర్తి

### షేక్‌పేటలో సిసి రోడ్డు పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన

హైదరాబాద్,అక్టోబర్ 6 ఎన్నికలతో సంబంధం లేకుండా నెల రోజుల్లోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జూబ్లీహిల్స్ లోని షేక్ పేట తేజా కాలనీలో సీసీ రోడ్డు, డ్రైయిన్స్ పనులకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి . ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించడంతో మంత్రితో కేక్ కట్ చేయించారు స్థానికులు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. నెల రోజుల ముందు సీసీ రోడ్డులు లేవని స్థానికులు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు సాంక్షన్ చేయించా. ఇక్కడ ప్రజల కోసం రూ. 40 లక్షలతో మొదలు పెట్టాం. ఎన్నికలతో సంబంధం లేకుండా నెలలో పనులు పూర్తి చేస్తాం. గతంలో బీఆర్ఎస్ ఓట్లు వేసుకొని గాలికి వదిలేసింది. 10 ఏళ్ళలో బీఆర్ఎస్ ఎలాంటి పనులు చేయలేదు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రజలు అందరు పనులు చేయిస్తున్నామని సంతోషంగా ఉన్నారు. ఇంకా మూడేళ్లు మేమే అధికారంలో ఉంటాం. ముందు ఉండి అన్ని అభివృద్ధి పనులు చేయిస్తాం అని అన్నారు. మరో వైపు జూబ్లీహిల్స్ బైపోల్ కు షెడ్యూల్ ప్రకటించింది ఈసీ. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. 14న కౌంటింగ్ జరగనుంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీపడుతుండగా.. కాంగ్రెస్,బీజేపీ ఇంకా అభ్యర్థులన్ను ÷నైల్ చేయలేదు.

## కంచరపాలెంలో దొంగల బీభత్సం

బంగారం,నగదు దోచుకున్న దొంగలు

విశాఖపట్నం,అక్టోబర్6 విశాఖపట్నంలో భారీ చోరీ జరిగింది. నగరంలోని రెడ్డి కంచరపాలెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇంట్లోకి దుండగులు చొరబడి 12 తులాల బంగారం, రూ.3లక్షల నగదు, కారుతో పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వృద్ధురాలు, ఆమె మనవడి కాళ్లు, చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగలు తీసుకెళ్లిన కారును మారికవలస వద్ద గుర్తించారు.

## నటుడు విజయ్ కారుకు ప్రమాదం

### జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన

జోగులాంబ గద్వాల,అక్టోబర్ 6 హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : ఐఎల్‌పీఏ

**న్యాయవ్యవస్థ గౌరవం కోసం ఏకతాటిపైకి రావాలి ఐఎల్‌పీఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ..**




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 6 / అక్షరం న్యూస్ –:

ఇండియన్ లీగల్ ప్రోఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ తరఫున, భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండించిన ఐ.యల్ పి.ఏ జిల్లా కన్వీనర్ న్యాయవాది జనపరెడ్డి గోపి. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్. పి.ఏ జిల్లా కార్యాలయం లో అడ్వకేట్ అంబటి రమేష్ అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం లో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి ఒక వ్యక్తి పై జరిగిన దాడి మాత్రమే కాదు, మొత్తం న్యాయవ్యవస్థ పై, న్యాయ స్వాతంత్ర్యంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని మేము ఖచ్చితంగా భావిస్తున్నాము. ఈ దుశ్చర్య న్యాయవృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన కుట్రగా భావించి, మేము దీనిని కఠినంగా ప్రతిఘటిస్తున్నాము. ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ ఈ సందర్భంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ కు తన పూర్తి మద్దతు తెలియజేస్తోందని తెలియచేశారు. న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని విశ్వసిస్తూ, రేపు ఉదయం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేసి, మెజార్టీ అభిప్రాయంతో కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపేలా తీర్మానించాలని, దీనికి ఐ.యల్. పి.ఏ. సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు.

**న్యాయమూర్తులపై దాడి అంటే, న్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై దాడి.**

అందువల్ల, న్యాయవృత్తి గౌరవం రక్షణలో మనమందరం ఏకమై నిలుద్దాం అని, మతోన్మాదుల దుశ్చర్యలు నశించాలని , ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్. పి.ఏ. భాధ్యులు న్యాయవాదులు యర్రపాటి కృష్ణ, అంబటి రమేష్, సుంకర భానుప్రియ, దోడ్డ సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎర్ర శ్రీనివాస్, బేబీ షామిలి, కాకటి నీలివేణి, సరిత, అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిపై కేంద్ర ప్రభారి అధికారి సోలామన్ అరోకియా రాజ్ ఐఏఎస్ సమీక్షా సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 6 / అక్షరం న్యూస్ –:

ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిని సమీక్షించడానికి, కేంద్రప్రభారి అధికారి సోలామన్ అరోకియా రాజ్ ఐఏఎస్, అదనపు కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ, సోమవారం జిల్లా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జిల్లా ప్రధాన కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ, మహిళా మరియు ఇతర అభివృద్ధి సంబంధిత కేంద్రాలను పరిశీలించిన తర్వాత, ఐడీఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. విద్యా రంగంలో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు పర్యవేక్షణతో అందించడం, పాఠశాలల్లో ఔషధ మొక్కల పెంపకం, విద్యా ప్రమాణాలను పెంపొందించే చర్యలు చేపట్టడం వంటి విషయాలను కలెక్టర్ వివరించారు.

ఆరోగ్య రంగంలో తల్లి–పిల్లల ఆరోగ్యం, నూతన బ్లడ్ బ్యాంకుల స్థాపన, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మేళవించిన వైద్య సేవల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో మునగా, వెదురు అజోల్ల, పుట్టగొడుగుల సాగు, చేపల పెంపకం యూనిట్లు, బయోచార్ తయారీ ఫామ్ పౌండ్ల నిర్మాణం వంటి పథకాల అమలు, అశ్వరావుపేటలో జీవ వనరుల కేంద్రం ఏర్పాటు మరియు మహిళా సంఘాల అభివృద్ధికి కల్పిస్తున్న సదుపాయాలపై స్పష్టంగా వివరించారు.

సమావేశంలో కేంద్రప్రభారి అధికారి సోలామన్ ఆరోకియా రాజ్ ఐఏఎస్ మాట్లాడుతూ.. ప్రతి శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒక ఆకాంక్షిత జిల్లా కాబట్టి, ప్రతి అభివృద్ధి సూచికపై సమగ్ర దృష్టి పెట్టి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా కార్యాచరణ కొనసాగించాల్సినదని స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 6 / అక్షరం న్యూస్ –:జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మరియు డీపిఓ రాంబాబు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు మరియు వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడిన సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. డీపిఓ రాంబాబు మాట్లాడ తూ, అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు.

ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు.



ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

**బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ ప్రకటన**




న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని–శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే 'ది ప్యారడైజ్'లో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు.

## సచిన్‌తో ప్రయాణం

**జీవితంలో మరవలేని అనుభూతి: తమన్**



ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమా నులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.

# నాగశౌర్య కొత్త సినిమా

# బ్యాడ్ బాయ్ కార్తీక్

**టీజర్ విడుదల చేసిన మేకర్స్**




నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్–ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷–టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గ్ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

**నటుడు నాగచైతన్య వెల్లడి**



'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

- ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ
- వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు
- అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు
- దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్దంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5–7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్దం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. కోహ్లీ, రోహిత్ నిబద్ధత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్ధంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వారు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

**మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు**



స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# గృహిణి అని గర్వగా చెప్పండి

**నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్**




బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది. ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

**వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!**



భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది. కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది. మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %జం% ఆస్ట్రేలియా %టి20×% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహించొద్దు

**ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు**

భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు. "ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్? షీట్?కు భారత్ - పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీలోనైనా ప్రతిసారీ ఇరుజట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు. ఇక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్?తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టెన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్థాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం. ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది. 'నా విధి బౌలింగ్? చేయడం, నేను నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను.' అని మ్యాచ్? తర్వాత జరిగిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్?లో క్రాంతి గౌడ్? అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని చిత్తుచేసింది. మొదట భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్. రిచా ఘోష్ కీలక ఇన్నింగ్స్ అందించింది. జెమీమా, ప్రతీక రావల్ చక్కగా రాణించారు. క్రాంతి గౌడ్, దీప్తి శర్మ విజృంభించడంతో ఛేదనలో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. ఈ పోరులో సిద్రా అమిన్ పోరాటం ఏమాత్రం సరిపోలేదు.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్

కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు. భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%వాహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది. సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. %ఖూా% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024%-%25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు. ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపింగ్‌లో, అతను 37 క్యాచ్‌లు తీసుకున్నాడు. ఆరు స్టంపింగ్‌లు చేశాడు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609